




**బి.కాం. పాసయిన వాసుదేవరావు వాళ్ళన్నయ్యకు చేదోడు వాదోడుగా ఉంటూ ఆరు నెలల అనుభవం గడించాడు.**

ఊరు చిన్నదైనా టెలిఫోన్ సౌకర్యం ఉంది. మిల్లులో ఆఫీసు గదిలో టెలిఫోన్ పెట్టించాడు డెకోలమ్ ఆఫీసు టేబిల్, తాతర ఫర్నిచర్‌తో అధునాతనంగా ఆఫీసు గదిని తయారు చేయించాడు

తమ కంపెనీకి 'రావ్ అండ్ రావ్' అని పేరు పెట్టి రిజిష్టరు చేయించాడు. వ్యాపార రీత్యా తమకు లావాదేవీలున్న ఊళ్ళకే కాక, హైదరాబాద్, మద్రాస్,




బొంబాయి నగరాలకు కూడా వేరుశెనగ ఆయిల్ డీలింగ్స్‌లో వెళ్ళి వస్తున్నాడిప్పుడు వాసుదేవరావు. లారీల లోడ్స్ స్థానే వ్యాగన్లలో సరకు రవాణా స్థాయికి వ్యాపారాన్ని అభివృద్ధి పరచాడు.

గుమాస్తా గుర్నాథం వాసుదేవరావుతో కొత్త చనువుగా ప్రవర్తిస్తూ, అతనికిప్పుడు ముఖ్య సలహాదారు డయ్యాడు.

ఓ రోజున మాటల సందర్భంలో ఆ

# కాంపిటీషన్

## కాశీరాజు పురుషోత్తం



ఊళ్ళోని మరో మిల్లు కంపెనీ వాళ్ళ ప్రస్తావన తెచ్చాడు గుర్నాథం.

"చినబాబుగారూ, నేను మీ దగ్గర పదహారేండ్లుగా పనిచేస్తున్నాను మన రైస్‌మిల్లూ, ఆ ధనలక్ష్మి రైస్‌మిల్లూ ఒకే సంవత్సరం, ఒకేరోజున వేర్వేరుగా ప్రారంభోత్సవాలు జరిపించుకొన్నాయ్. నేను మీ నాన్నగారితో చెవినిల్లు గట్టుకొని చెప్పగా చెప్పగా ఆయిల్ ఎక్స్‌పెల్లర్‌ని పెట్టించి, నూనె వ్యాపారాన్ని మనం మూడు సంవత్సరాలుగా చేస్తున్నాం. అదే ఆయిల్ ఎక్స్‌పెల్లర్ని వాళ్ళు పదిసంవత్సరాల క్రితం స్థాపించారు. పిండి మరల్ని పెట్టారు. ధనలక్ష్మి కంపెనీ పేరుతో అనేక కంట్రాక్టులు సాగిస్తున్నారు. ఎరువుల వ్యాపారం చేస్తున్నారు ధనలక్ష్మి ఫైనాన్సింగ్ కార్పొరేషన్ని నడిపిస్తున్నారు. ఎన్నో కంపెనీల ఏజెన్సీలు సంపాదించారు. ఇవన్నీ చాలవన్నట్టు ఊరవతల భూమి కొని షెడ్లు కట్టించి, ఫుడ్ కార్పొరేషన్ వారికి ఆ షెడ్లను అద్దె కింద లీజ్ కిచ్చారు. ఇంతకీ నేను చెప్పొచ్చేదేమిటంటే ధనలక్ష్మి కంపెనీ యజమానుడైన మధుసూధనం పోయిన తర్వాతే ఆయన ఇద్దరు కొడుకులూ వ్యాపారాన్ని చేబట్టి అంత అభివృద్ధికి తెచ్చారు. మీరూ ఇద్దరన్నదమ్ములే వాళ్ళ తలలుదన్నే వ్యాపారాన్ని మీరూ చెయ్యొచ్చు. వాళ్ళలా ఏజెన్సీలు పొంది, మీ వ్యాపారాన్ని బాగా విస్తరింప జేయాలనేదే నా ఆకాంక్ష" ఉత్సాహంతో వివరించాడు గుర్నాథం.

"నీ ఎంకరేజ్‌మెంటుకి థాంక్స్ గుర్నాథం. మా అన్నయ్యతో మాట్లాడుతాను"

ఆ రోజు రాత్రి డైనింగ్ టేబిల్ ముందు కూర్చొని కబుర్లాడుకొంటూ భోంచేస్తున్నారు ధర్మారావు, వాసుదేవరావు.

"అన్నయ్యా మనం బిజినెస్‌ని కాస్త ఎక్స్‌పాండ్ చెయ్యాలి. ధనలక్ష్మి కంపెనీలా మనమూ కంట్రాక్టుల్ని చేపడ్దాం. నేనూ కష్టపడతాను."

"గుర్నాథం సలహాయేనా?"

"అవుననుకో. అతనిచ్చిన సలహా తప్పు కాదుగా!"

"తప్పులేదుగాని ఎదుటి వ్యాపారస్తుని లాభసాటి తనాన్ని చూసి అసూయతో మన మెప్పుడూ వ్యాపారం సాగించరాదు ఎదుటివాణ్ణి అనుకరించవచ్చు. అయితే. మన వ్యాపార రహస్యాల్ని మన గుప్పిట్లోనే పెట్టుకొని వ్యాపారం చెయ్యాలి. అప్పుడే ముందంజ వేయగలం." తన అనుభవాల్ని విప్పి చెప్పాడు ధర్మారావు.

"అన్నయ్యా, మన ఊళ్ళో హైస్కూలు బిల్డింగ్ కంట్రాక్టు కోసం ప్రయత్నం చేద్దామని వుంది."

"అలాగే ట్రయ్ చేయ్. ఆ టెండర్ మనకే రావచ్చు"

జిల్లా పరిషత్ ఆఫీసుకెళ్ళొచ్చి, టెండర్ ఫారాల్ని వాసుదేవరావు కందిస్తూ, "మనకీ కాంట్రాక్టు తప్పకుండా తగుల్తుం" దన్నాడు గుర్నాథం.

"టెండర్ ఫారాల్లో, సూచనల్లో కొట్టొచ్చినట్టు మొదటి పేజీలోనే వ్రాసినట్టు లోకల్ కంట్రాక్టర్కి 'ప్రిఫరెన్సు' కింద ధనలక్ష్మి వాళ్ళకి పోవచ్చుగా?'

"ఇప్పుడున్న హెడ్మాస్టారికి జిల్లాపరిషత్ ఆఫీసులో మాంచి పలుకుబడి వుంది. ఆయన ఛార్జి తీసుకొన్న రోజే హైస్కూలు బిల్డింగ్ ఫండ్ వసూళ్ళలో కుంభకోణం జరిగిందని జిల్లా పరిషత్తుకి ఫిర్యాదు పంపాడు. కేసింకా నడుస్తూనే ఉంది. ధనలక్ష్మి కంపెనీ–పెద్ద ప్రొప్రైటర్ చెన్నయ్య హైస్కూలు బిల్డింగ్ కమిటీ అధ్యక్షుని హోదాలో డబ్బు వసూలు చేసి, రసీదు లివ్వకుండా వసూలైన మొత్తాన్ని జిల్లా పరిషత్తుకి మొత్తం జమ కట్టకుండా పదివేలు స్వాహా చేసి కూర్చున్నాడు. అంచేత వాళ్ళు టెండర్ ఎమౌంట్‌ని తక్కువ వేసి కంట్రాక్టు పొందినా హెడ్ మాష్టారు మాత్రం ఊర్కోడు."

"ఇందుకేనేమో అన్నయ్య ఈ కంట్రాక్టు తమకొస్తుందన్నాడు" మనస్సులో అనుకున్నాడు వాసుదేవరావు.

అనుకొన్నట్టే హైస్కూలు బిల్డింగు కంట్రాక్టు రావ్ అండ్ రావ్ కంపెనీకి మంజూరయింది. ఆ కంట్రాక్టువల్ల పదివేలు ఆదాయ మొచ్చింది. ఆ లాభంలో అన్నయ్య సలహా ప్రకారం ఆ సంవత్సరం జిల్లా గ్రిగ్ స్మారక క్రీడా పోటీల కేంద్రంగా ఊళ్ళోని హైస్కూల్ని ఎంచుకోవడం వల్ల ఆటల పరికరాల్ని కొనడానికయ్యే ఖర్చులకు గాను, వెయ్యి రూపాయలు 'డొనేష' నిచ్చాడు వాసుదేవరావు.

గుర్నాథాన్ని సలహాల నడగడం లేదు కాని అతన్ని 'ఇన్‌ఫర్మేషన్ బ్యూరో'గా వాడుకొంటున్నాడిప్పుడు వాసుదేవరావు.

ఓ రోజున వాసుదేవరావిచ్చిన చనువుతో టేబిల్‌కి ఎదురుగా కుర్చీలో కూర్చొని బాతాఖానీ కొడుతున్నాడు గుర్నాదం.

"గుర్నాథం! ధనలక్ష్మి వాళ్ళు బోలెడన్ని కంపెనీలలో ఏజన్సీల్ని ఎలా పొందగల్గుతున్నారోయ్" సూటిగా ప్రశ్నించాడు వాసుదేవరావు.

"అదా బాబూ ధనలక్ష్మి కంపెనీ అన్నదమ్ముల హయాంలో కొచ్చింది. వాళ్ళిద్దరూ చదువుకొన్నవాళ్ళే. హిందూ పేపరు, ఆంధ్రప్రదేశ్ గెజెట్, జిల్లా గెజెట్, 'టెండర్' పక్ష పత్రిక, డెయిలీ ఎకనమిక్ రెవ్యూ, ఆంధ్రా సర్కిల్ టెలిఫోన్ డైరెక్టరీ, హైదరాబాద్, మద్రాస్, బొంబాయి, కలకత్తా, అహమ్మదాబాద్, కాన్పూర్ నగరాల టెలిఫోన్ డైరెక్టరీలు టైమ్స్ ఆఫ్ ఇండియా వారి డైరెక్టరీ – ఇయర్‌బుక్ - అప్‌టు డేట్‌లవి తెప్పిస్తుం

టారు. వాటిలో చూచి ప్రముఖ కంపెనీల 'ఏడ్స్'లు సేకరించి లాభసాటిగా ఉన్న ఏజెన్సీలకీ, కంట్రాక్టులకు 'ఎస్సయ్' చేసి, ఇక్కడి రైతులకు ఆయా సీజన్లలో కావల్సిన రసాయనిక ఎరువుల్నీ, విత్తనాల్నీ, వ్యాపారస్థులకు కావలసిన వస్తువుల్నీ కొని, వాటిని అమ్మి లాభాల్ని ఆర్జిస్తూ ఉంటారు." కంఠతా పట్టిన పాఠంలా చెప్పాడు గుర్నాథం.

* * *

పోస్టుమాస్టర్ రామానుజం, పోస్టాఫీసుకి రమ్మని వాసుదేవరావుకి కబురు చేశాడు.

వాసుదేవరావు పోస్టాఫీసులోకి అడుగు పెట్టగానే కూర్చోమని చెబుతూ ఓ కాగితాన్ని అందించాడు రామానుజం. ఆ కాగితాన్ని అందుకొన్నట్టూ సంతకం పెట్టించుకున్నాడు వాసుదేవరావు చేత. ఆ సమయంలో అక్కడ ఆఫీసు సిబ్బందే కాక ఇద్దరు ముగ్గురు ఊళ్ళోని వాళ్ళున్నారు. ఆ కాగితాన్ని చదవకుండానే, మడిచి జేబులో ఉంచుకొని బయటి కొచ్చేశాడు వాసుదేవరావు.

ఇంట్లో కొచ్చింతర్వాత చూచి చదువుకొన్నాడు. పోస్టాఫీసుల ఇన్‌స్పెక్టర్ దగ్గర నుంచి వాసుదేవరావుకి వచ్చిన 'ఎంక్వయిరీ' నోటీసది. పోస్టల్ ఉద్యోగి నరసింహాన్ని వలలో వేసుకొని, ఇతరులకి సంబంధించిన ఉత్తరాల్ని చేజిక్కించుకొని, వాటిల్లోని విషయాల్ని గ్రహించి తద్వారా ఎదుటి వాళ్ళకి నష్టాల్ని కల్గించే చర్యలకి పూనుకొన్నట్లు వాసుదేవరావుపై అభియోగం సూచింపబడి ఉంది. అందులో ఎంక్వయిరీ మరునటి ఆదివారం ఉదయం పదింటికి పోలీస్ స్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్ సమక్షంలో జరుపబడే సంగతి తెలియబరచి ఉంది.

ఆ పేపర్ని ప్రక్కగా ఉంచి ఆలోచనల్లో మునిగాడు. అనవసరంగా ఊబిలో ఇరుక్కొన్న ఘట్టాల పొరలు తెరలు తెరలుగా కదులుతున్నాయ్ అతని మనస్సులో.

* * *

"హల్లో వాసుదేవరావుగారూ రండి కూర్చోండి" అన్నాడు రామానుజం.

టాపిక్‌నెలా మొదలెట్టాలో వాసుదేవరావుకి ఆలోచనకి రాలేదు. రామానుజం వాంచిన తలెత్తకుండా రిజిష్టర్ లోని మొత్తాల్ని కూడడంలో నిమగ్నుడై ఉన్నాడు.

"లొంగే మనిషిగా లేడే!" అనుకొని, విషయాన్ని మార్చి, "మాస్టారూ మాకు



పోస్టుబాక్స్ కావాలండీ."

"మీ మిల్లు దగ్గర్లోనే ఉంది. పోస్టు డబ్బా పెట్టడానికి రూల్స్ పెర్మిట్ చేయవండీ"

"అది కాదండి. మా టపాల్ని ప్రత్యేక డెలివరీకై పోస్టు బాక్స్ నెంబరు ఏర్పాటు చేయించండి."

"సబ్ పోస్టాఫీసు కొత్తగా ఏర్పాటయింది. అంచేత పోసుబాక్సుల ఏర్పాటుకు వీలు పడదండి."

### సైకిళ్ళకు గిరాకీ

పశ్చిమ జర్మనీలో సైకిళకు విపరీతమైన గిరాకీ ఏర్పడుతున్నది. సైకిళని ఉపయోగించటం వలన రెండు ప్రయోజనాలు సమకూరుతున్నాయి. పెట్రోలు ధరలు విపరీతంగా పెరుగుతుండటం వలన సైకిళ్ళు ఖర్చును తగ్గించగలవు. ఆఫీసుల్లో పనిచేసే ఉద్యోగులకు మామూలుగా వచ్చే గుండె జబ్బులు సైకిలు తొక్కటం వలన రావు. పశ్చిమ జర్మనీలో ప్రస్తుతం ప్రతి పదిమంది ఆఫీసు ఉద్యోగులలో ఒకరికి సైకిలు వుంది. పైగా ఆఫీసుకు సైకిలుపై వచ్చేవారికి ఆదాయపు పన్నులో రాయితీలుకూడా యిస్తున్నారు. సైకిళ్ళకు గిరాకీ పెరగడంతో ఉత్పత్తిదార్లు కూడా క్రొత్తరకాలను ప్రవేశ పెడుతున్నారు.

"థ్యాంక్యూ ఫార్ ది ఇన్‌ఫర్మేషన్" అంటూ బయటి కొచ్చేశాడు వాసుదేవరావు.

మర్నాటి ఉదయం ఇంట్లో వున్నాడు వాసుదేవరావు.

"పోస్టు" కేకేసుకొంటూ వచ్చాడు పోస్ట్‌మేన్.

ఎక్‌నాలెడ్జ్‌మెంటు రసీదులమీద సంతకాలు చేస్తూ, "నీ పేరేమిటోయ్? సంతులబ్బాయి వేనా?" అడిగాడు వాసుదేవరావు.

"నా పేరు నరసింహం. పాడీవూరు కాదండీ."

మరుసటి ఆదివారం మధ్యాహ్నం మూడింటికి బస్సులో ఎక్కాడు పోస్ట్‌మేన్ నరసింహం. అది బస్సుల వాసుదేవరావు ఎక్కాడు. నరసింహం కూర్చొన్న సీటుకు ప్రక్కగా ఖాళీగా ఉంటే అక్కడికెళ్ళి కూర్చొన్నాడు. వాసుదేవరావుని చూచి లేవబోయాడు నరసింహం.

"కూర్చోవోయ్. పబ్లిక్ బస్సేగా ఫరవాలేదు, పట్నానికెళుతున్నావా?"

"అవునండీ. పిక్చర్ కెళుతున్నాను."

కండక్టర్ వాళ్ళ సీటు దగ్గరికొచ్చాడు.

నరసింహం టిక్కెటు డబ్బు లివ్వబోతూంటే, అతన్ని వారించి, రెండు టిక్కెట్ల డబ్బులూ వాసుదేవరావు ఇచ్చాడు. బస్సు దిగగానే వద్దంటున్నా లాక్కెళ్ళి, టిఫిన్, కాఫీల్ని నరసింహానికిప్పించాడు.

"నేనూ సరదాగా సినిమాకొచ్చేనోయ్" అంటూ నరసింహాన్ని సినిమా థియేటర్‌కు తీసుకెళ్ళి రెండు ఫస్ట్‌క్లాస్ టిక్కెట్లు కొన్నాడు.

సినిమా అయిపోగానే, బస్‌స్టాండ్‌లో బస్సుకోసం ఎదురు చూస్తున్నప్పుడు, "నరసింహం, మాకో చిన్న సహాయం చేయాలోయ్" నరసింహం వైపు చూస్తూ నెమ్మదిగా అడిగాడు

"నేను మీకు చేయాల్సిన సహాయ మేమిటండీ?"

"నీ చేతిలో ఉన్నదే. నీవు టపాల్ని సార్టింగ్ చేసి, డెలివరీ చేయడానికి బయట కొచ్చి, అయ్యర్ హోటల్లో నీవు టిఫిన్ చేస్తున్నప్పుడు, ధనలక్ష్మి వాళ్ళ ఉత్తరాల కట్టను, రబ్బరులు ప్రక్కగా ఉన్న టేబిల్ మీద నీ సంచీతోపాటు ఉంచాలి. నేనేర్పాటు చేసిన ప్రకారం, హోటల్ కుర్రాడు రంగయ్య ఆ కట్టను లోపలి గదిలోకి తీసుకెళ్ళి ముఖ్యమైన కంపెనీల ఏడ్రసుల్ని రాసుకొని, వెంటనే ఉత్తరాల కట్టనలాగే తెచ్చి ఉంచుతాడు. నీవు టిఫిన్ చేసి, కాఫీ త్రాగేలోపుగానే ఈ పని, హోటల్లో రెండో కంటికి తెలియకుండా జరిగేలా ఏర్పాటు చేశాను. నెల నెలా నీకయ్యే టిఫిన్ డబ్బుల్ని అయ్యర్‌కి నేనిచ్చేస్తాను. ఇదిగాక నీకు నెలకు వంద ముట్టచెబుతాను."

"నాకేమో భయమేస్తూ ఉందండీ. ఈ పని చేయటానికి నా మనస్సొప్పటంలేదు. ఈ విషయం బయటికి పొక్కిందంటే, నా ఉద్యోగానికి ముప్పు ఏర్పడడమే గాకుండా ఆ చెన్నయ్యగారు నా చర్మాన్ని ఒలిపించేస్తారు."

"నీకూ, నాకూ, అయ్యరికి, రంగయ్యకే

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.



వివాహము వాయిదా వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్కలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్: 700, 1010.

పవిత్ర రుద్రాక్ష
1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబీరంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్తశంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు, లభించును. కోరినవారికి పరలపట్టి పంప బడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.
Shree Jagdamba Bhawan
(A.M.) SONEPAT-131001.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సా
లేపనముతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరముండదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స. ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి కాతుంది. సకాలంలో హెడెన్సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్యు లందరూ సిఫారసు చేస్తున్నారు! హెడెన్సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు.
గమనించండి సకాలంలో హెడెన్సా చికిత్స చేసుకుంటే ముమ్ముందు శస్త్ర చికిత్స అవసరముండదు!
3627 TG

# కాంపిటీషన్

ఈ ఏర్పాటు గూర్చి తెలుసు, నేనున్నాను. నీ ఉద్యోగం ఊడేంత తప్పు నీవేం చేస్తున్నావనీ! వాళ ఉత్తరాల్ని డెలివరీ చెయ్యకపోతేగా వాళ్ళకు సందేహం కల్గేది. రోజూ టేబిల్ మీద ఉంచేటప్పుడు, లెటర్సుని ముందుగా లెక్కబెట్టి మరీ ఉంచు. కవర్ని విప్పదీయడులే రంగయ్య. కంపెనీల ఎడ్రసుల కోసమే ఈ తాపత్రయమంతా" నరసింహానికి ధైర్యం కలిగేటట్లు నచ్చజెప్పాడు వాసుదేవరావు.

* * *

"చినబాబుగారూ" గుర్నాథం కేకతో గతస్మృతుల భావ తరంగాల వించి తేరుకొన్నాడు వాసుదేవరావు.

"గుర్నాథంగాడి బోడి సలహాల వల్లే చిక్కుల్లో పడ్డాను" మనస్సులో అనుకొని, పైకి మాత్రం గంభీరంగా మొహం పెడ్తూ, "రావోయ్, చెలాన్లు తయారు చేసేశావా! ఇదిగో క్యాష్ లెక్క పెట్టుకో."

గుర్నాథం అలా వెళ్ళగానే, దర్మారావు ఇంట్లో కొచ్చేడు.

"ఏమిటి వాసూ అలా దిగాలుగా ఉన్నావ్?"

"నేనో గొడవలో పడ్డానన్నయ్యా"

"అదా, మూడ్రోజుల ముందే తెలుసు నాకు. నీ మూలంగా ఆ వరపింహం చెన్నయ్య చేత చావుదెబ్బలు తిన్నాడు. అయినా ఈ చిన్న విషయానికే బెంబేలు పడిపోతే నీవెలా వ్యాపారం చేస్తావ్!"

"అన్నయ్యా తప్పు జరిగిపోయింది. ఆ రంగయ్యగాడు బొంబాయి ఎడ్రస్‌తో పాటు, వాళ్ళ 'పెయింట్స్' ఏజెన్సీ కోసం ధరావత్తు కట్టాల్సిన గడువు మూడ్రోజులున్నాయనీ చెప్పగా, ఆ ఏజెన్సీని మనం కొట్టేయ్యాలనే ఉద్దేశ్యంతో డబ్బు పదివేలూ కట్టి ఏజెన్సీని మనం పొందాం. తర్వాత ధనలక్ష్మీ వాళ్ళు ఆ కంపెనీతో 'కరెస్పాండెన్సు' చేసి, అసలు సంగతి తెలుసుకొన్నట్టుంది."

"అలా జరిగితే నీవు మాత్రం ఊర్కొంటావా చెప్పు."

"వ్యాపార మర్మాల్ని మనస్సులో పెట్టుకొని వ్యాపారం చెయ్యాలనీ, ఎవ్వరినీ సంప్రదించవద్దనీ నీ సలహా ప్రకారమే ఎడ్రసుల సేకరణ సంగతీ నీతో చెప్పలేదన్నయ్యా" కళ్ళనీళ్ళ పర్యంత మయింది వాసుదేవరావుకి.

## ఆటోమేటిక్ బైనాక్యులర్

జపానులోని హోయా కార్పొరేషను వారు క్రొత్తరకం ఆటోమేటిక్ బైనాక్యులర్సును తయారు చేశారు దీనివలన కదిలే వస్తువులు స్పష్టంగా కన్పించగలవు. ఒకచోటునుండి మరొక చోటుకు కదులుతూ పరిశీలించే వానికి కూడా దృష్టి అతి చక్కగా వుండగలదు. అంతా ఆటోమేటిక్‌గానే జరుగుతుంది బటన్ నొక్కినపుడు యిందులోని రెండు అద్దాలు రెండు ప్రతిబింబాలను ఏర్పాటు చేస్తాయి. వస్తువు వున్న దూరం ఒక ఎలక్ట్రానిక్ యంత్రం లెక్కగట్టి అందిస్తుంది. దాని అనుగుణంగా చిన్న మోటారు దర్పణముల స్థానాన్ని అమర్చగలదు మానవ నేత్రం పనిచేసినంత వేగంగా యివన్నీ జరిగిపోగలవు. కదిలే వస్తువు లను పరిశీలించడానికి యిది బహు చక్కగా వుంటుంది.

"ఎంక్వయిరీ ఎప్పుడు వాసూ?"

"మరునటి ఆదివారమన్నయ్యా."

"ఇంకా మూడు రోజు లున్నాయిగా. పట్నానికి రేపే వెళ్తాన్నా. కలకత్తా కంపెనీ పేరొకటి ఎడ్రస్‌తో పాటు సృష్టించి కాగితంమీద రాసివ్వు. ఎంక్వయిరీలో వాళ్ళ ఆటల్ని కట్టిస్తా" నవ్వుతూ అన్నాడు ధర్మారావు.

* * *

పోస్టల్ ఇన్‌స్పెక్టర్, పోస్ట్‌మాస్టరు, సబ్‌ఇన్‌స్పెక్టర్ పోలీస్ స్టేషన్‌లో టేబిల్ చుట్టూ వున్న కుర్చీలలో కూర్చొన్నారు. ఎదరగా కుర్చీలలో ధనలక్ష్మి కంపెనీతాలూకు చెన్నయ్య, రాధయ్య, వాళ్ళ గుమాస్తా గోపాల్, రావ్ అండ్ రావ్ కంపెనీ వాళ్ళయిన ధర్మారావు, వాసుదేవరావు, గుర్నాథం కూర్చొని వున్నారు. పోస్ట్‌మేన్ నరసింహం, పోస్టల్ క్లర్కు పవనకుమార్. పోలీస్‌స్టేషన్‌లో డ్యూటీలో ఉన్న ముగ్గురు కానిస్టేబిళ్ళు నిల్చొని వున్నారు.

మొదటపోస్టల్ ఇన్‌స్పెక్టర్‌మాట్లాడుతూ "ధనలక్ష్మి కంపెనీవాళ్ళు నాకిచ్చిన కంప్లెయింట్ ననుసరించి, మేము డిపార్టుమెంటు వాళ్ళయినా పోస్టుమాస్టారు గార్ని

## స్త్రీలకు

జెకొస్లొవేకియా యిమిటేషన్

ముత్యాలదండ రూ. 6/-

వివరాలకు:

ప్రసాద్ ఎంటర్‌ప్రైజెస్,


1-8-301 చిక్కడపల్లి, హైద్రాబాద్.



## రచయిత(త్రు)లకు సదవకాశం

మీ "నవలలు, కథలు, కవితలు" పంపించి బహుమతులు గెల్చుకోండి. వెంటనే రచనలు "శ్రీ K.V. రాజు, కరుణ పబ్లికేషన్స్, వినోదాటాకీస్ స్త్రీల గేటు సందు, విజయవాడ-520002"కు పంపించండి.





## ఒలింపిక్ టేప్ రికార్డర్

రు. 40/- లకే

చూడముచ్చనైన కేబినెట్‌లో బిగించబడినది. ఆటోస్టాప్, ఎం.ఐ.సి. కండెన్సర్, ఏ/సి-కరెంట్-బ్యాటరీ, ఆటో లెవెల్ కంట్రోల్ గలవు. అదనపు స్పీకరు ఇయర్‌ఫోన్ పాకెట్. మా సేల్సు ప్రమోషను పథకంలో రు. 40/- లకే పొందవచ్చును. అడ్వాన్సు అవసరంలేదు. నేడే మీ ఆర్డరు పంపండి. ఏజంట్లుకూడా కావలెను.

OLYMPIC INDIA (WAP)

Sachdeva Market, Hamilton Road, DELHI-110006.







## కాంపిటీషన్

పోస్ట్‌మేన్ నరసింహాన్ని విచారించి, వాళ్ళ స్టేట్‌మెంట్లని రికార్డు చేశాను. కంప్లైయింట్స్‌లో కనుబరచిన కథనాన్ని ఒప్పుకొంటూ నరసింహం, 'కన్‌ఫెషన్' స్టేట్‌మెంట్ రాసిచ్చాడు. మనం కాస్త ప్రొసీడ్ అయిం తర్వాత అయ్యర్ని, రంగయ్యను పిలిపిద్దాం" అంటూ ఆగేడు.

"వ్యాపారంలో 'కాంపిటీషన్' పేరుతో, 'జెలసీ' రేకెత్తి మాత్సర్యం మనస్పర్థలు ఏర్పడుతాయనే ఉద్దేశ్యంతో నే నెప్పుడో పోస్టుమాస్టారు గార్ని మాకో పోస్టు బాక్స్‌ని 'ఎలాట్' చెయ్యమని కోరాము. ఆయన వీలు కాదన్నారు" ఠక్కున అన్నాడు వాసుదేవరావు.

"ఈ పాయింట్ ఇంటాక నాతో ఎందుకు చెప్పలేదురా?... దీంతో కేసుని బోల్తా కొట్టిచ్చేసా..." మనసులో అనుకొని, "ఇన్‌స్పెక్టర్‌గారూ. మా తమ్ముడు మా తపాలు డెలివరీకై ప్రత్యేకమైన ఏర్పాటును పోస్టుమాస్టరుగార్ని కోరిన సంగతి నోట్ చేసుకోండి," ఉద్వేగంతో అన్నాడు ధర్మారావు.

అందరూ ధర్మరావు వేపు ఆసక్తితో చూశారు.

"మాపై 'కంప్లెయిన్' చేసిన ధనలక్ష్మి కంపెనీ వాళ్ళే మా ఉత్తరాల్లోని కిడసులు తెలుసుకొని, మేము వ్యాపారంలో పైకొస్తున్నామనే అసూయతో మా మీద అనవసరంగా రిపోర్టు పంపి మమ్మల్ని కించపరచాలను కొంటున్నారు. మొన్న మా కందిన మా కలకత్తా కంపెనీవాళ్ళు రాసిన ఉత్తరం ప్రకారం మా కంపెనీకి ఆర్థిక సామర్థ్యతలేదని ఎవరో ఆ కంపెనీకి రాశారుట. మా కొచ్చే ఉత్తరాల కిడస్‌లు గ్రహించి, ఆ కంపెనీకి ధనలక్ష్మి వాళ్ళే రాశారని మా అనుమానం" చెప్పుకపోతున్నాడు ధర్మారావు.

చిన్నయ్య కోపంతో లేచాడు.

"ధర్మారావుగారు చెప్పిందంతా అబద్ధం" అరిచాడు.

గుర్నాథం అందించిన ఫైల్‌ప్యాడ్‌ను తీసుకొని, ఓ కాగితం దగ్గర తన వేలిముద్ర నుంచి, ప్యాడ్‌ని సబ్‌ఇన్‌స్పెక్టర్‌కి అందించాడు ధర్మారావు.

సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆ లెటర్ని చదివి, పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌కి ప్యాడ్‌ని అందించాడు. పోస్టల్ ఇన్‌స్పెక్టరు ముఖకవళికలు కొంత

# వారఫలం

**2-10-1981 శుక్రవారం మొదలు**
**8-10-1981 గురువారం వరకు**

మేషం : అన్ని రంగాలవారికి సదవకాశాలుంటాయి. రావలసిన బాకీలు వసూలు అగుటకు మార్గమున్నది. కళాసాహిత్య రంగాలలో ప్రగతి సూచక వారం. ఆరోగ్యలోపము లేదు. స్త్రీలకు : ఉన్నతి విద్యావకాశాలు వస్తువాహన సేకరణకు అవకాశం గల వారం.

వృషభం : మీ గొప్పదనాన్ని అణచివేయాలని ప్రయత్నించే వారుంటారు. వృత్తి వ్యాపారాలు తృప్తిగా నుంటాయి. మిత్ర సహాయం ఆశించరానివారం. వ్యాపారం బాగాసాగి పోతుందని చెప్పటానికి వీలు లేదు. స్వతంత్రంగా వ్యవహరించటం ఏమంత మంచిదిగాదు. స్త్రీలకు: హాయి, ఆనందం, ఆర్థిక లాభంగల వారం.

మిథునం : మానవులకు, కార్యసాధకులకు, వ్యాపార దక్షత గలవారికి సహనంతో వ్యవహరించదగిన వారం. బంధు సహాయం అపేక్షించదగినవారం. క్రయ విక్రయాలలో అనుకూలత గలదు. స్త్రీలకు: కళాసాహిత్యరంగాలలో సంభవం. క్రీడాపనిలో లాభంగలదు.

కర్కాటకం : మీకు సహాయం చేసేవారు జారుకుంటారు. అందువల్ల అన్నివిధాలా హెచ్చరికతో మెలగాలి. వ్యాపారవృత్తులలో మీకు అనుకూలతగలదు. భయంతోనో, భక్తితోనో అన్నిరంగాలలో మెలగాలి. స్త్రీలకు : అధిక విద్యార్జనకు, దూర ప్రాంతాల ప్రయాణానికి, వృత్తిలో ప్రగతికి ఇది అనుకూల వారం.

సింహం: మిమ్మల్ని డబ్బు అడగడానికి చాలమంది ప్రయత్నిస్తారు. ఎంత జాగ్రత్తగా వ్యవహరిస్తే అంతమంచిది. ఉద్యోగవృత్తులందు ప్రగతి సాధించనున్నారు. కొందరికు నూతనంగా ఉద్యోగాలు లభించనున్నాయని గ్రహించాలి. స్త్రీలకు: ఆస్తి కొనుగోలు చేయటం ముఖ్యవిషయం.

కన్య: మోయలేని బరువు నెత్తిన పెట్టుకోకండి. పరులకు సహాయం చేయాలనే తాపత్రయం ఏమంత మంచిది? ఆదాయం బాగానే ఉంటుంది గాని వ్యయం కూడా చెప్పదగినంత గలదు. ఈవారం ఇళ్ళు, నగలు సమకూర్చుకోగలుగుతారు. స్త్రీలు: అన్నిరంగాలలో ముందంజ వేయటానికి అనుకూల కాలం. గృహస్థితిలో క్రమంగా అనుకూలత కనిపించనున్నది.

తుల: పరువుప్రతిష్ఠలని, మానం, మేషం ఎంచుతూ కూర్చోకండి. వ్యయ శనిబాధ మరీ అతిశయించే మార్గమున్నది. అనవసరంగా ధన వ్యయం చేయవలసివస్తుంది. జాగ్రత్త వహించండి. రోడ్డు ప్రమాదానికి గురికాకుండా చూచుకోవాలి. స్త్రీలకు: ముందువెనుకలాలోచించి, అన్నిరంగాలలో మెలగాలని గ్రహించాలి.

వృశ్చికం: మీనుండి చాలకాలంగా దూరం పోయిన మిత్రులో, బంధువులో మరలా మీతో చేరే ప్రయత్నాలుండగలవు. బంధుప్రీతికై మిత్రమైత్రికై తహతహలాడుతారు. చాలకాలంగా ప్రగతి గానక నిలచిన వ్యవహారాలు మరలాసాగిపోయే మార్గం కనిపిస్తుంది. వ్యాపారంబాగాసాగిపోతుంది. స్త్రీలకు : విద్యాయోగ్యతలకు అవకాశం ఆదాయాభివృద్ధి ఉత్సాహం కనిపిస్తుంది.

ధనుస్సు: ఆదాయానికి లోపంలేదు వ్యర్థ ప్రయాణాలు, ప్రయత్నాలుండగలవు. ఆరోగ్యం లోపిస్తుంది. రాజ్యభావంలో గురుశనులున్నారు గా. గోచారరీత్యా మీకు వారుఅపకారం చేయనున్నారు. వయస్సు మీరినవారు మరీ జాగ్రత్త పడాలి. స్త్రీలకు : సుఖసంతోషాలు, ఆదాయాభివృద్ధి అధికారాభివృద్ధి కనిపిస్తుంది.

మకరం : ధన దాయమున్నది. ఉద్యోగంలో అభివృద్ధి కనిపిస్తుంది, క్రయ విక్రయాలలో లాభించే మార్గమున్నది. అధికారులవలన జరుగ వలసిన పనులు సుకరంగా సాగిపోతాయి. బంధు విరోధం కలుగుతుందేమో జాగ్రత్త! స్త్రీలకు : కొందరకు దూరదేశానికో, విదేశానికో ప్రయాణం చేయవలసిన పరిస్థితులేర్పడుతాయి. ఆదాయంగల వారమే

కుంభం : అప్పులు వసూలు చేయుటలో శ్రద్ధవహిస్తే, మీకు అనుకూలదాయకమే జాయింటు వ్యాపారస్థులు జాగ్రత్తగా సంచరించదగినవారము. చిత్రరంగంలో, రాజకీయ రంగంలో సంఘంలో మీకు ప్రతిష్ఠ అతిశయించే మార్గమున్నది. స్త్రీలకు :కుటుంబానందం, ఆదాయం సుఖం, విజయం గలవారం.

మీనం : ఏపని చేసినా, ఏవ్యాపారం పట్టినా ఏ వ్యవహారంలో జోక్యం కలుగజేసికొనినా, ఏవస్తువులు క్రయంచేసినా, శ్రద్ధావహించవసరం. ముఖ్యులెవరోయింటికి రావటం, ముఖ్య విషయాలు తెలిసికోవటం జరుగుతుంది. స్త్రీలకు :వస్తుసేకరణ నూతన విషయాలు తెలిసికోవటం, రాజకీయంగా లాభించటం జరుగుతుంది. ఆరోగ్యలోపంలేదు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

---

మారాయి, ఆ కాగితాన్ని చూచి చదివేక—

"ధర్మారావుగారు చెప్పిందాంట్లో నిజం లేకపోలేదు" అన్నాడు సబ్‌ఇన్‌స్పెక్టర్.

"మేమూ లెటర్ని చూడాలి" అంటూ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ దగ్గరికెళ్ళాడు రాధయ్య.

"డోంట్ బి వెక్సయిటెడ్" అన్నాడు సబ్‌ఇన్‌స్పెక్టర్.

"మీ రెండు కంపెనీల ఉత్తరాల డెలివరి విషయంలో మీకికమీదట మనస్పర్థలురాకుండా మీ లెదర్ బ్యాగ్సును పోస్టుమాస్టారుగారికిస్తే ఉత్తరాల సార్టింగయిన వెంటనే వాటిని బ్యాగులలో ఉంచి మీమీ ఏజెంట్లకు అప్పజెప్పే ఏర్పాటును రేపటినుంచే చేయిస్తాను. ఈ ఊళ్ళో మీ కంపెనీలు రెండూ మంచి వ్యాపార సంస్థలు. ఇలా లేనిపోని ఫిర్యాదులు పంపి డిపార్టుమెంటు వాళ్ళని ఇరకాటంలో పెట్టడం భావ్యం కాదం"టూ లేచాడు పోస్టల్ ఇన్‌స్పెక్టర్.

"ఈ కాంప్రమైస్ ఫార్ములా సబబుగా ఉందం"టూ సబ్‌ఇన్‌స్పెక్టర్ కూడా కుర్చీలోంచి లేచాడు.

ఇంట్లో కొచ్చింతర్వాత వాసుదేవరావు ప్యాడ్‌లోని లెటర్ని చూస్తూ, "కలకత్తా కంపెనీ లెటర్‌హెడ్‌ని 'మోనోగ్రాం'తో సహా ప్రింట్ చేయించి, 'మేటర్' టైప్‌చేయించి రబ్బర్ స్టాంపు కూడా తయారు చేయించి, ఉత్తుత్తి సంతకం కింద స్టాంపు వేయించి, సబ్ ఇన్‌స్పెక్టర్ని నమ్మేలా చేశావన్నయ్యా."

"లెటర్ కంటే ముఖ్యం వందరూపాయలు బాగా పనిచేసినాయ్."

"వంద రూపాయ లేమిటన్నయ్యా?"

"వాసూ! వారం రోజుల క్రితం రైటరొచ్చి, సబ్‌ఇన్‌స్పెక్టర్ రెండొందల్ని అప్పుగా అడిగి పట్టమన్నారని నన్నొచ్చడిగాడు. నేనొచ్చి కలుసుకొంటానని రైటర్‌తో చెప్పి వెంటనే సబ్‌ఇన్‌స్పెక్టర్ని కల్సుకొని నీవు ఇంట్లోని బీరువా తాళాన్ని పట్టుకెళ్ళావనీ, జేబులో వందే ఉన్నాయనీ చెబుతూ వందిచ్చి, ఆ సొమ్ముని తిరిగివ్వనవసరం లేదని చెప్పి వచ్చేశాను. ఆ విశ్వాసంతో, సబ్‌ఇన్‌స్పెక్టర్ వాళ్ళ ఉత్తరాన్ని చూడాలన్న కోరికను తిరస్కరించి మనకెంతో సహాయం చేశాడు. లేకుంటే గొడవయి వుండేది."

"ఆఫీసర్లు అప్పు అడిగితే, కొంత సొమ్ముని ఉచితంగా వాళ మొహాన్ని పారేయటం కూడా వ్యాపార సంబంధమైన కిటుకే" మనస్సులో అనుకొన్నాడు వాసుదేవరావు.